కాంగ్రెస్ నాయకులను నమ్మి మోసపోవద్దు

• బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి • మీ బిడ్డగా వస్తున్నా మరోసారి ఆశీర్వదించండి • కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

చిలుకూరు, నవంబర్ 9 : గ్రామాల్లోకి వచ్చి పూటకో మాట చేప్పే కాంగ్రెస్ నాయకులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మండలంలోని సీతారాంపురం, చిలుకూరు, రామచంద్రానగర్, కొండాపురం, మాధవగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న గ్రామాలు ప్రస్తుతం అన్ని రకాల మౌలిక వసతులతో కళకళలాడుతున్నాయన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. నియోజకవర్గంలో పెద్దలమని చెప్పుకునే నాయకులు అంతా ఒకచోట చేరి బీఆర్ఎస్‌ను విమర్శిస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కొత్త బిచ్చగాళ్లులా గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నారని, ఇన్ని రోజులు గుర్తుకు రాని ప్రజలు ఎన్నికలు రాగానే గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఈ నాయకులంతా ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆడబిడ్డ పెండ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకు పౌష్టికాహారం, ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతీ అయితే రూ.12వేలిచ్చి ప్రభుత్వ వాహనంలోనే ఇంటి దగ్గర దింపడం బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఆసరా పింఛన్లు వారి కార్యకర్తలకే ఇస్తే ప్రస్తుతం అర్హులందరికీ అందిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుదారులకు రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. మహిళలకు గ్యాస్ సిలెండరు రూ.400కే ఇస్తామన్నారు. రైతుబంధు ఇస్తామంటే ఇవ్వవద్దని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేశాడని, ఇలాంటి నాయకులా రైతుల గురించి పట్టించుకునేదన్నారు. వారి టికెట్లకే గ్యారంటీ లేదు గాని వీరు గ్యారంటీ పథకాలు ఇస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎప్పుడూ మీ వెంటే ఉండే నాయకుడిని గుర్తించి ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దేశంలోని రాష్ట్రాలన్నీ తెలంగాణ వైపు చూస్తున్నాయన్నారు. రైతులకు నాణ్యమైన 24గంటల కరెంట్ ఇస్తున్నామన్నారు. నియోజకవర్గం ఆయకట్టు పరిధి కావడంతో పొలాలు ఎండిపోతున్నాయని సీఎం దృష్టికి తీసుకు పోవడంతో సాగర్‌లో డెడ్‌స్టోరేజీ ఉన్నా రైతుల కోసం నీటిని 15 రోజులు విడుదల చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోనిరాగానే ప్రతి గ్రామంలో ఇండ్లు లేని వారికి గృహలక్ష్మి పథకంతో కట్టిస్తామన్నారు. ఇప్పటికైనా ఆలోచించి ఓటువేసి మరలా తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం గ్రామంలోని పాత చిలుకూరు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండాసైదయ్య, నాయకులు దొడ్డా సురేశ్, జానిమియా, బట్టు శివాజీనాయక్, కస్తూరి నర్సయ్య, అల్సకాని జనార్దన్, పులగం రవీంద్రకుమార్, బెల్లంకొండ రమణానాగయ్య, భాషం సైదులు, ఉపేందర్, లింగయ్య, కుర్రా అచ్చయ్య పాల్గొన్నారు.

జనసంద్రంగా గ్రామాలు

బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ చిలుకూరు మండలంలో ప్రచారంతో గ్రామాలు జనసంద్రంగా మారాయి. ఏ గ్రామంలో పర్యటిస్తే ఆ గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. చిలుకూరులో ర్యాలీలో భాగంగా డప్పు కొడుతూ అందరితో కలిసి నడిచారు. కళాకారుల ఆటాపాట అలరించాయి. అనంతరం చిలుకూరులో టీడీపీ నుంచి పలువురు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

కుట్రలను ఛేదిస్తూ ఒక్కటైతున్నరు

(మొదటి పేజీ తరువాయి)

సస్యశ్యామలంగా ఉంటుందని నమ్మి గులాబీ కండువా కప్పుకొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలో నిలువకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని వైఎస్ఆర్‌టీపీ అధినేత షర్మిల తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిపాల వేణుయాదవ్ గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు నేతృత్వంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా వేణుయాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సబ్సిడీ గొర్రెల యూనిట్ల పంపిణీ ద్వారా గొల్లకుర్మలు ఆర్థికంగా నిలదొక్కుంటున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు కాపాడుకుంటారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మోతె మండలాధ్యక్షుడు శీల సైదులు పాల్గొన్నారు.

అనంత శ్రీనివాస్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

కలకోవలో బీఆర్ఎస్‌లో చేరికలు

మునగాల, నవంబర్ 9 : మండలంలోని కలకోవ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో బీఎస్పీ మండలాధ్యక్షుడు అనంత శ్రీనివాస్ గురువారం గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లయ్యయాదవ్ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కొంపెల్లి వీరబాబు, గన్నా నర్సింహారావు, తొండల లింగయ్య, మునగలేటి నాగయ్య, అమరగాని వీరభద్రం, మునగలేటి వీరబాబు, పనస వీరయ్య, మండప చిన్న సైదులు, దొంతగాని లింగయ్య, సుంకరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించాలి

కోదాడ నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కోదాడ రూరల్ : దోరకుంట గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోతె : కూడలి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్, నవంబర్ 9 : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని దోరకుంట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చిమిర్యాల పీఏసీఎస్ అధ్యక్షుడు ముత్తవరపు రమేశ్, మలిదశ ఉద్యమకారుడు బురేల కర్ణాకర్, బీసీ సంఘం మండల అధ్యక్షులు పత్తిపాక శ్రీనివాస్ రావు, జాల శ్రీనివాస్‌రావు, వెంకట్రామయ్యనాయుడు, తుమ్మల వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలడుగు నాగరాజు, కన్నె భార్గవ్, గోవిందు, వెంకటయ్య పాల్గొన్నారు.

మోతె : బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపు ఖాయమని కూడలి సర్పంచ్ పొనుగోటి నర్సింహారావు అన్నారు. మండలంలోని కూడలి గ్రామంలో గడపగడపకు ప్రచార కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వీరనాయక్ పాల్గొన్నారు.

నడిగూడెం : వచ్చే ఎన్నికలో బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి కోరారు. మండలంలోని వల్లాపురంలో గురువారం గడగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బడేటి చంద్రయ్య, ఖలీల్ అహ్మద్, అనంతుల ఆంజనేయులు, బోనగిరి ఉపేందర్, కాసాని సతీశ్, నూకపంగు ఈదయ్య పాల్గొన్నారు.

నడిగూడెం : వల్లాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి

సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

• బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు అజయ్‌కుమార్

మునగాల, నవంబర్ 9 : కార్యకర్తలు సమష్టిగా పని చేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు సుంకర అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో బొల్లం మల్లయ్యయాదవ్ ఐదేండ్లుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ కొనసాగిస్తున్నారన్నారు. పదవులు అనుభవించి ఇతర పార్టీలకు వెళ్లిన వారితో ఎలాంటి నష్టం లేదన్నారు. మండలంలో పార్టీ భారీ మెజార్టీ సాధించేలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సొసైటీ వైర్మన్ కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, సర్పంచ్ లింగారెడ్డి, కోల ఉపేందర్, మండల ఉపాధ్యక్షుడు గోపిరెడ్డి నాగిరెడ్డి, సైదులు, ఉడుం కృష్ణ, శ్రీనివాస్, లింగయ్య, ఎల్పీ రామయ్య, శంకర్, లాక్యానాయక్, చారి, రంగన్న, నాగేంద్రబాబు, వసంత కుమార్ పాల్గొన్నారు.

మునగాల : బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సుంకర అజయ్‌కుమార్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్లు పోయినది

నెల్లూరి ఉషశ్రీ W/o.సత్యనారాయణ, R/o.3-218/ 2/8/3/B, నయానగర్, కోదాడ. నా యొక్క సైట్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.10883/2008, లింక్ Doc No.3711/1984తో పాటు LIC Bond Police No.643363595 గలవి 29.10.2023న చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లో జిరాక్స్‌కు గ్లోబస్ స్కూల్ నుండి వస్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర॥9000163826.

NLG-

డాక్యుమెంట్లు పోయినది

దేవినేని కళావతి W/o.కొల్లు వెంకటేశ్వర్లు, మునగాల (గ్రా॥) & (మం॥) సూర్యాపేట జిల్లా నా యొక్క సైట్ సేల్ డీడ్ డాక్యుమెంట్ No.10884/2008, లింక్ Doc No.3711/1984 గలవి చిలుకూరు బస్టాండ్ సెంటర్ దగ్గరలోని జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర॥9000163826.

NLG-

PLOT FOR SALE

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

WANTED

★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన శ్రద్ధతో క్షుణ్ణంగా విచారించడం కోసమనిందగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారుడు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.